05-07-2023 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇది ఆల్మైటీ గవర్నమెంట్, తండ్రితోపాటు ధర్మరాజు కూడా ఉన్నారు, అందుకే తండ్రికి మీరు చేసిన పాపాలను తెలియజేసినట్లయితే సగం క్షమించబడతాయి"

ప్రశ్న:- రాజధానికి యజమానులుగా మరియు ప్రజల్లో షావుకార్లుగా ఏ ఆధారముగా తయారవుతారు?

జవాబు:- రాజధానికి యజమానులుగా అయ్యేందుకు చదువుపై పూర్తి శ్రద్ధ ఉండాలి. చదువు ద్వారానే పదవి ప్రాప్తిస్తుంది. షావుకారు ప్రజలుగా అయ్యేవారు జ్ఞానాన్ని తీసుకుంటారు, బీజాలను కూడా నాటుతారు (సహయోగులుగా అవుతారు), అలాగే పవిత్రముగా కూడా ఉంటారు కానీ చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టరు. ఎప్పుడైతే మొదట - స్వయముగా భగవంతుడే మమ్మల్ని చదివించేందుకు వస్తున్నారు అన్న పూర్తి నిశ్చయము ఉంటుందో అప్పుడే చదువుపై పూర్తి శ్రద్ధ ఉంటుంది. ఒకవేళ పూర్తి నిశ్చయము లేకపోతే ఇక్కడ కూర్చున్నా కూడా బుద్ధిహీనులు వలె ఉంటారు. ఒకవేళ నిశ్చయము ఉంటే రెగ్యులర్ గా చదవాలి, ధారణ చేయాలి.

పాట:- నయనహీనునికి దారి చూపించు ప్రభూ... (నయనహీన్ కో రాహ్ దిఖావో ప్రభు...)

ఓం శాంతి. కలియుగాన్ని అంధకార నగరము అని అంటారు ఎందుకంటే ఆత్మలందరూ ఆరిపోయి ఉన్నారు, నేత్రాలు లేని కారణంగా అంధులుగా ఉన్నారని కాదు, అంధకార నగరములో అందరూ జ్ఞాన నేత్రాలు లేని అంధులకు పిల్లలుగా, అంధులుగా ఉన్నారు, తమోప్రధానులుగా అయిపోయారు. ఆత్మలమైన మనందరి తండ్రి ఆ పరమాత్మ. ఎప్పుడైతే ఆత్మలమైన మనమందరమూ అక్కడ మూలవతనములో ఉంటామో అప్పుడు వెలుగుతున్న జ్యోతులు వలె ఉంటాము. మొట్టమొదట సతోప్రధానంగా, సత్యమైన బంగారములా ఉండేవారు. సత్యయుగాన్ని గోల్డెన్ ఏజ్ అని అంటారు. హిందీలో పారస్ పురి అని అంటారు. ఇప్పుడిది ఐరన్ ఏజ్ అనగా తమోప్రధాన రాతిబుద్ధి కలవారిగా ఉన్నారు. సత్యయుగములో ప్రతి ఇల్లూ ప్రకాశవంతముగా ఉంటుంది, కలియుగములో ప్రతి ఇల్లూ అంధకారమయంగా ఉంటుంది. దేవీ-దేవతా ధర్మం కనుమరుగైపోయింది. అందరూ ధర్మభ్రష్టముగా, కర్మభ్రష్టముగా ఉన్నారు. స్వయాన్ని దేవతలుగా పిలిపించుకోలేరు ఎందుకంటే వికారులుగా ఉన్నారు. తండ్రి సావర్కర్ అనే వ్యక్తి ఉదాహరణను తెలిపారు. వారికి ఇలా చెప్పడం జరిగింది - ఆది సనాతనమైనది దేవీ-దేవతా ధర్మం కదా, మరి మీరు ఆది సనాతన హిందూ మహాసభ అని ఎందుకు అంటారు? అప్పుడు అతను అన్నారు - దాదాజీ, మేము స్వయాన్ని దేవతలుగా పిలిపించుకోలేము ఎందుకంటే మేము అపవిత్రులుగా ఉన్నాము. కావున ఇప్పుడు దేవతా ధర్మ స్థాపన జరుగుతోంది ఎందుకంటే ఇది మిషనరీ కదా. ఏ విధముగా క్రైస్టు వచ్చినప్పుడు క్రిస్టియన్లు లేరో, అలాగే ఈ సమయంలో కూడా దేవతా ధర్మం లేదు. ఇప్పుడు బ్రాహ్మణుల స్థాపన జరిగింది. బ్రాహ్మణులే మళ్ళీ దేవీ-దేవతలుగా అవ్వనున్నారు. పరమపిత పరమాత్మ అంటున్నారు - నేనే దేవీ-దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తాను. నేను ఆత్మలైన మీ పారలౌకిక తండ్రిని, నేను మిమ్మల్నందరినీ పంపించివేస్తాను. ఏ విధముగా ఆ క్రిస్టియన్ల మిషనరీ ఉందో, అలాగే ఇది దేవతా ధర్మపు మిషనరీ. స్వయంగా పారలౌకిక పరమపిత పరమాత్మ అంటారు - పిల్లలూ, మీరు ఏదైతే వింటూ వచ్చారో అదంతా అసత్యమే, డ్రామానుసారంగా ఇది మళ్ళీ జరుగవలసిందే, అయినా కానీ మాయ బంధనాల నుండి విడిపించేందుకు కల్ప-కల్పము నేను వచ్చి అర్థం చేయిస్తాను మరియు వచ్చి బ్రహ్మా ద్వారా దేవతా ధర్మాన్ని స్థాపన చేయిస్తాను. ద్వాపరము నుండి మళ్ళీ ఇతర అనేక ధర్మాలు స్థాపించబడతాయి. ఆ సమయంలో దేవతా ధర్మం ఉండేది కాదు, దానిని రావణ రాజ్యం అని అంటారు. గీత భారత్ యొక్క సర్వోత్తమ శాస్త్రము ఎందుకంటే అది భగవంతుని ద్వారా వినిపించబడినది. మిగిలిన శాస్త్రాలన్నీ మనుష్యులు వినిపించినవి. శ్రీకృష్ణుడు సత్యయుగములో ప్రారబ్ధాన్ని పొందారు. ఇప్పుడు బాబా అంటున్నారు - నేను భారత్ లో లక్ష్మీ-నారాయణుల రాజ్య స్థాపన చేయడానికి వచ్చాను. గీతను వినిపించేవారు ఎవ్వరూ ఈ విధంగా అనలేరు. భగవంతుడే అంటారు - హే భారతవాసీ పిల్లలూ, నేను బ్రహ్మా ద్వారా దేవతా ధర్మాన్ని స్థాపన చేయడానికి వచ్చాను. మొదట బ్రహ్మా ద్వారా బ్రాహ్మణులు కావాలి. దేవతలు ప్రారబ్ధాన్ని అనుభవిస్తారు, వారు ఎవరి కళ్యాణము చేయరు. వారు రాజులు, అక్కడ సంపద ఎంతో ఉంటుంది, మాయ ఉండదు, కావున దానిని స్వర్గము అని అంటారు. ఇప్పుడు భారత్ నరకముగా ఉంది. గీతను వినిపించేవారు ఎవ్వరూ - కామం మహాశత్రువని, దానిపై విజయాన్ని పొందడం ద్వారా మీరు స్వర్గాధిపతులుగా అవుతారని చెప్పలేరు. మీరు మొత్తం భారత్ అంతా తిరిగినా కానీ ఇలా చెప్పేవారు ఎవ్వరూ ఉండరు ఎందుకంటే, వారు స్వయమే వికారులుగా

ఉన్నారు. ఇది అందరి అంతిమ జన్మ అని పాపం వారికి కూడా తెలియదు. బాబా తెలియజేస్తున్నారు, మొదట ఇది ఇతని అనేక జన్మల అంతిమ జన్మ, ఇతనిలోకి నేను ప్రవేశిస్తాను అనగా ఇప్పుడు ఇది మొత్తం సృష్టి అంతటి అంతిమము. ఈ ఒక్క జన్మ కొరకు మీరు పవిత్రత యొక్క బాధ్యతను చేపట్టండి. ఇది అసత్యమైన విషయమేమీ కాదు. మహా భారీ యుద్ధాన్ని కూడా చూస్తున్నారు. కొద్ది-కొద్దిగా రిహార్సల్ జరుగుతూ ఉంటుంది. పిల్లలు వినాశనము-స్థాపన యొక్క సాక్షాత్కారాన్ని కూడా చూసారు. దీని ద్వారా - ఇది అంతిమ జన్మ అని నిరూపించబడుతుంది. గీతను వినిపించేవారు ఇంకెవ్వరూ - ఇది అంతిమ జన్మ అని, అందుకే పవిత్రత యొక్క బాధ్యతను చేపట్టండి అని చెప్పలేరు. ఇది మీ రాజయోగము. మీరు రాజ్యం కొరకు తపస్య చేస్తారు. ఇప్పుడు ఈ సత్యమైన సంపాదనను చేసుకోవాలి. ఈ అంతిమ జన్మలో రాతినాథుల నుండి పారసనాథులుగా అవుతారు, పూర్తిగా ఉన్నత పదవిని పొందుతారు.

నా పాత పిల్లలు ఎవరైతే ఉన్నారో, ఎవరినైతే మాయ భస్మీభూతులుగా చేసిందో, వారిని వచ్చి మేల్కొలిపాను. ఇతను తెల్లగా ఉండేవారు. ఇప్పుడు ఆత్మలందరూ నల్లగా, తమోప్రధానముగా ఉన్నారు. ఆత్మయే నల్లగా మరియు తెల్లగా అవుతుంది. ఆత్మను నిర్లేప అని అనడం పూర్తిగా అసత్యము. ఆత్మ సంస్కారాలను తీసుకువెళ్తుంది. ఇప్పుడు బాబా అంటారు, పిల్లలైన మీరు ఈశ్వరీయ మతముపై ఉన్నారు. భారత్ లో దేవీ-దేవతల రాజ్యం ఉండేదని యూరోపియన్లు కూడా అంటారు. భగవాన్ రామ, భగవతి సీత అని అంటారు కానీ, వారిని భగవాన్ అని అనలేము. అది దేవీ-దేవత ధర్మము. అక్కడ భగవంతుడు ఎవరూ ఉండరు. భగవంతుడు ఒక్కరే. దేవతలు ముగ్గురు. మిగిలినదంతా మనుష్య సృష్టియే. ఏ విధముగా క్రైస్ట్ వచ్చి ధర్మ స్థాపన చేసినప్పుడు క్రిస్టియన్లు లేరో, అలాగే ఇప్పుడు దేవతా ధర్మం కనుమరుగైపోయింది. అన్నింటికన్నా ఉత్తమమైన ధర్మం దేవతలది. బాబా అంటారు, నేను మొట్టమొదట ఈ ఆత్మిక బ్రాహ్మణ ధర్మాన్ని రచిస్తాను. ఈ ఆత్మిక బ్రాహ్మణులు పరంధామానికి దారిని తెలుపుతారు. భక్తులకు తమ ఇంట్లో కూర్చునే భగవంతుడు లభిస్తారు అని అంటారు. కావున బాబా అంటారు, మొదటి నంబరులో ఉన్న భక్తులు తప్పకుండా దేవతలుగా అవుతారు. భక్తి మార్గాన్ని మొట్టమొదట లక్ష్మీ-నారాయణులే ప్రారంభించారు. సోమనాథ మందిరాన్ని వారే తయారుచేసారు. తండ్రి ఎంత స్పష్టంగా తెలియజేస్తారు. ఎవరైతే రాజధానికి యజమానులుగా అవ్వవలసి ఉంటుందో, వారే ఈ జ్ఞానాన్ని తీసుకుంటారు. ఎవరైతే ప్రజల్లో షావుకార్లుగా అవ్వవలసి ఉంటుందో, వారు ఈ జ్ఞానాన్ని కూడా వింటారు, బీజాలను కూడా నాటుతారు కానీ చదువు ఎక్కువగా చదవరు, పవిత్రముగా ఉంటారు. బాబా అంటారు - పిల్లలూ, ఇది చదువు, చదువు ద్వారానే పదవి లభిస్తుంది. ఇది చాలా ఉన్నతోన్నతమైన పదవి. మొదట ఈ నిశ్చయము ఉండాలి - భగవంతుడు పిల్లలైన మమ్మల్ని చదివించేందుకు వచ్చారు, అంతేకానీ శ్రీకృష్ణుడు కాదు. అయితే, ఈ చదువు ద్వారా మనం శ్రీకృష్ణునిగా అవుతాము. యువరాజులుగా, యువరాణులుగా మీరందరూ అవుతారు. ఎవరికైతే ఈ నిశ్చయము పూర్తిగా ఉండదో, వారు స్కూల్లో బుద్ధిహీనుల వలె కూర్చుంటారు. ఒకవేళ నిశ్చయము ఉంటే రెగ్యులర్ గా చదువుకోవాలి, లేకపోతే ఏమీ అర్థం చేసుకోనట్లే. అవినాశీ బాబా ద్వారా ఈ అవినాశీ ప్రారబ్ధము లభిస్తుంది. మిగిలినవారంతా స్మశానగ్రస్తులుగా అయిపోతారు. కొద్దిమంది మాత్రమే ఉంటారు. అప్పటికల్లా మనం తయారైపోతాము. ఆ తరువాత వారు అంతమైపోతారు. మేము, మీరు కల్పపూర్వము కూడా ఇవన్నీ చూసాము, ఇప్పుడూ చూస్తున్నాము. 5,000 సంవత్సరాల తర్వాత మళ్ళీ ఈ ధర్మ స్థాపన చేస్తున్నాను అని ఇప్పుడు అంటాను ఎందుకంటే వాళ్ళలో బ్రహ్మాండము మరియు సృష్టి యొక్క ఆదిమధ్యాంత జ్ఞానం ఉండదు. ఈ జ్ఞానం బాబాయే వచ్చి ఇస్తారు. బ్రహ్మాండము అనగా ఆత్మలు అండాకారములో ఉండే స్థానము. ఆ సన్యాసులేమో బ్రహ్మమును ఈశ్వరుడు అని అంటారు. ఇప్పుడు బ్రహ్మము అనేది తత్వము మాత్రమే. పరమపిత పరమాత్మ శివుడు. వారు బ్రహ్మోహం అని కూడా అంటారు, అలాగే శివోహం అని కూడా అంటూ ఉంటారు. కానీ శివుడు - బ్రహ్మ, విష్ణు, శంకరుల రచయిత. భగీరథుడు గంగను తీసుకువచ్చారు అని అంటారు కదా. ఆ భగీరథుడు మానవుడు. నందీగణము అంటే జంతువైనట్లు. వారు గోశాల అన్న పదాన్ని విని ఎద్దును చూపించారు. మందిరాలలో కూడా లక్ష్మీ-నారాయణులవి మరియు సీతారాములవి కరక్ట్ చిత్రాలు ఉన్నాయి. వీరు ఉన్నతోన్నతులు, ప్రారబ్ధాన్ని అనుభవిస్తారు. అక్కడ ప్రజలు కూడా ప్రారబ్ధాన్ని అనుభవిస్తారు. లక్ష్మీ-నారాయణ ది ఫస్ట్, ది సెకండ్, ది థర్డ్... ఇలా ఎనిమిది తరాలు నడుస్తాయి. పిల్లలు రాజ్యం చేస్తారు. సీతా-రాములది కూడా ఇలాగే కొనసాగుతుంది. ఆ తరువాత జగదాంబను ఆదిదేవి అని మరియు బ్రహ్మను ఆదిదేవ్ అని అనడం జరుగుతుంది. ఆడమ్ మరియు ఈవ్ - వీరిరువురూ ఇప్పుడు నల్లగా ఉన్నారు, మళ్ళీ తెల్లగా అవ్వనున్నారు. ప్రపంచానికి ఈ విషయాల గురించి తెలియదు. కాళీ, దుర్గ, అంబ, ఇవన్నీ ఒక్కరి పేర్లే. అసలు పేరు సరస్వతి. కావున ఆత్మ నల్లగా అవుతుంది, అంతేకానీ ముఖము ఏమైనా నల్లగా ఉంటుందా. ఈ సమయంలో ఆత్మలందరూ నల్లగా ఉన్నారు. మనమంతా కోతుల వలే ఉండేవారము,

ఇప్పుడు బాబా మనల్ని తమ సైన్యముగా చేసుకున్నారు. ఇప్పుడు రావణునిపై విజయాన్ని పొందుతున్నాము.

బాబా అంటారు, నేను మీకు సర్వ శాస్త్రాల, వేదాల సారాన్ని బ్రహ్మా ద్వారా వినిపిస్తాను. బ్రహ్మా చేతిలో శాస్త్రాలను చూపిస్తారు. శాస్త్రము అయితే ఒకటే ఉండాలి కదా! బ్రహ్మా చేతిలో ఇప్పుడు శిరోమణి గీత ఉంది. బాబా కూర్చుని బ్రహ్మా ద్వారా సర్వ వేదాల-గ్రంథాల సారాన్ని తెలియజేస్తున్నారు. దానిని గీత అని అంటారు. అంతేకానీ ఇక్కడ వేరే శాస్త్రాలేమీ లేవు. బుద్ధిలో గీత ఉంది. గీతలో కామం మహాశత్రువు అన్న భగవానువాచ ఉంది కావున గీతను వినిపించేవారికి కూడా దీనిపై విజయాన్ని పొందినట్లయితే స్వర్గానికి యజమానులుగా అవుతారు అని తెలియజేయాలి. వారెప్పుడూ ఈ విధముగా చెప్పరు. అందరూ అసత్యమే వినిపిస్తూ ఉంటారు. మనం కూడా అసత్యమే వినిపించేవారము. నేను కూడా ఎంతోమంది గురువుల వద్దకు వెళ్ళాను. వారందరినీ మర్చిపొమ్మని అర్జునుడికి కూడా చెప్పడం జరిగింది. నీ ఈ గురువులను కూడా పావనంగా చేసేది నేనే. ఇప్పుడు మీరు ఏదైతే చదివారో దానినంతటినీ మర్చిపోండి, మీరు ఏదైతే వినలేదో దానిని నేను ఇప్పుడు వినిపిస్తాను. ఇప్పుడు మీరు గవ్వతుల్యము నుండి వజ్రతుల్యముగా అవుతారు. ఇప్పుడు ఇదంతా అంతమవ్వనున్నది. పిల్లలైన మీరు వినాశనాన్ని-స్థాపనను చూసారు, అందుకే పురుషార్థము చేస్తున్నారు. తండ్రి వద్ద అందరి లెక్కాపత్రము ఉంటుంది. నేను ఇటువంటి పాపిగా ఉండేవాడిని, ఇది చేసాను - అని రాసి ఇస్తారు. ఎందుకంటే ధర్మరాజు అయిన బాబా అంటారు, నాకు వినిపించడం ద్వారా సగం మాఫీ చేస్తాను. ఇదంతా వ్యక్తిగతముగానే ఉంటుంది. చదవగానే చింపేస్తారు. ఇది సర్వశక్తివంతుని ప్రభుత్వము. ఇప్పుడు ఇది చిన్న వృక్షముగా ఉంది. దీని తోటమాలి స్వయంగా భగవంతుడే. మెల్లమెల్లగా వృద్ధి జరుగుతుంది. మాయ వెంటనే వాడిపోయేలా చేస్తుంది. ఎక్కడి విషయాన్ని ఎక్కడి కథ రూపంలో చూపించారో చూడండి. మన లక్ష్మీ-నారాయణులు మర్యాదా పురుషోత్తములుగా, పురుషోత్తమనీలుగా, మహాన్ పవిత్రులుగా ఉండేవారు. ఇక్కడైతే అందరూ అపవిత్రులుగా ఉన్నారు. అక్కడ పవిత్ర గృహస్థ ఆశ్రమ ధర్మము ఉండేది. ఇక్కడ అపవిత్ర గృహస్థ అధర్మముగా ఉంది. మరి ప్రపంచము ఎలా కొనసాగుతుంది అని అడుగుతారు. బాబా అంటారు, అసలు ఈ ప్రపంచము ఉండేదే లేదు, అంతమవ్వనున్నది. కావున కామ వికారములోకి వెళ్ళడాన్ని విడిచిపెట్టండి. మీకు జన్మ-జన్మాంతరాలూ వికారీ మాత, పితల నుండి విషపు వారసత్వము లభిస్తూ వచ్చింది. ఇక విషపు వారసత్వాన్ని ఆపి వేయండి అని నేను ఆజ్ఞను జారీ చేస్తున్నాను. లేదంటే వైకుంఠములోకి వెళ్ళలేరు. వికారాలపై విజయం పొందినట్లయితే స్వర్గములోకి వెళ్తారు లేకపోతే పాతాళమే. రామరాజ్యం ఆకాశమైతే రావణరాజ్యం పాతాళము. ఇది డ్రామా. ఈ సమయంలో దేవతా ధర్మం వారు ఇతర ధర్మాలలోకి కన్వర్ట్ అయిపోయారు. వారికి తమ నిజ ధర్మం గురించి తెలియదు. ఏదైనా ధర్మంలో కాస్త సుఖము చూడగానే వెంటనే అటువైపుకు కన్వర్ట్ అయిపోతారు. ఇటువంటివారిని హాఫ్-కాస్ట్ అని అంటారు. ఇక్కడ కూడా ఎవరైనా బ్రాహ్మణ కులములోకి వచ్చి కూడా పురుషార్థములో బలహీనముగా ఉంటే ప్రజా పదవి లభిస్తుంది. తండ్రి అన్నీ స్పష్టంగా తెలియజేస్తారు.

ఋషులు, మునులు మొదలైనవారు త్రికాలదర్శులుగా ఉండేవారు అని అంటారు కానీ ఈ జగత్తు అంతా అసత్యము అని అన్నప్పుడు మరి వారు త్రికాలదర్శులు ఎలా అవుతారు? ఎన్నో ప్రలాపాలు వినిపిస్తూ వచ్చారు. ఫలానావారు నిర్వాణధామానికి వెళ్ళారు అని అంటారు - ఇది కూడా అసత్యమే. అందరూ పాత్రను అభినయించి ఇక్కడ హాజరవ్వాలి. తండ్రియే అందరికీ గైడ్. బాబా ఎవరినీ భక్తి నుండి విడిపించరు. ఎప్పటివరకైతే పరిపక్వ అవస్థకు చేరుకోరో అప్పటివరకు భక్తి చేయవచ్చు. నేను ఎవరికీ గురువును కాను, ఇది గుర్తుంచుకోండి. ఏ విధముగా మీరు వింటున్నారో, అలాగే నేను కూడా శివబాబా నుండి వింటున్నాను. మనందరికీ గురువు ఆ ఒక్క నిరాకారుడే. అచ్చా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ అంతిమ జన్మలో పవిత్రంగా ఉంటామని ప్రతిజ్ఞ చేసి బాధ్యతను చేపట్టాలి. నల్లగా ఉన్న ఆత్మను తెల్లగా అనగా సతోప్రధానముగా తయారుచేసే పురుషార్థము చేయాలి.

2. అవినాశీ ప్రారబ్ధాన్ని తయారుచేసుకునేందుకు నిశ్చయబుద్ధి కలవారిగా అయి ఈ చదువును రెగ్యులర్ గా చదవాలి. ఇప్పటివరకూ ఏదైతే చదివారో దానిని బుద్ధి ద్వారా మర్చిపోవాలి.

వరదానము:- విజయం యొక్క ఉల్లాస-ఉత్సాహాల ద్వారా నిరాశను ఆశలోకి పరివర్తన చేసే నిశ్చయబుద్ధి భవ

ఒకవేళ నిశ్చయము దృఢమైనదిగా ఉన్నట్లయితే సదా విజయము ఉండనే ఉంటుంది. విజయము యొక్క ఉల్లాస-ఉత్సాహాలు సదా ఉండాలి, నిరాశా సంస్కారము ఉండకూడదు. ఎటువంటి కష్టతర కార్యమైనా సరే ఎంత సహజమైనదిగా అనుభవమవ్వాలంటే అసలు ఇది పెద్ద విషయమేమీ కాదు అన్నట్లు అనిపించాలి ఎందుకంటే అనేక సార్లు ఆ కార్యాన్ని చేసి ఉన్నాము, కొత్త విషయాన్ని ఏమీ చెయ్యటము లేదు, అందుకే నిరాశ యొక్క నామ-రూపాలు కూడా ఉండకూడదు. ఈ పరివర్తన జరుగుతుందో జరుగదో... అన్న సంకల్పము ఏ స్వభావ-సంస్కార విషయంలోనూ రాకూడదు, మీరు సదా కాలానికి విజయులుగా ఉండనే ఉన్నారు.

స్లోగన్:- శక్తిశాలిగా అవ్వాలనుకుంటే సదా ఖజానాల స్మృతి మరియు స్మరణలో ఉండండి.